శెట్టిపల్లి లేఔట్ పనుల వేగం పెంచండి

⇨ జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు ప్లాట్లును కేటాయింపు, పంపిణీ ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులపై ఇంచార్జీ జాయింట్ కలెక్టర్, నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ నారపురెడ్డి మౌర్య, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ (తుడా) దివాకర్ రెడ్డి,

2 లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 28 నవంబరు 2025 8 పేజీలు

రూ. 260కోట్లతో..

తిరుమల తరహాలో శ్రీవారి ఆలయం

- దేవతల రాజధాని అమరావతిలా మన రాష్ట్ర రాజదాని
- ప్రజలందరు ఆరోగ్యం, సంపద, ఆనందంతో జీవించాలి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతిలోని శ్రీవారి ఆలయ అభివృద్ధి పనులకు వైభవంగా అద్వేష్టక శిలాన్యాసము

2లో



శ్రీవారి లడ్డు కల్తీలో...

మరో అరెస్ట్

● శ్రీవారి ఆలయ ఈ.ఈ సుబ్రమణ్యం అరెస్ట్

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల కల్తీ నెయ్యి కేసులో విచారణ కొనసాగుతున్న సమయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మరొకరు అరెస్ట్ అయ్యారు. గతంలో టీటీడీ మార్కెటింగ్ జీఎం గా ప్రస్తుత ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యంను పోలీసులు అరెస్ట్ చేశారు. సుబ్రమణ్యంను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. తిరుపతి రుయా ఆస్పత్రిలో ఆయనకు వైద్య పరీక్షలు చేయించారు. సుబ్రమణ్యం అరెస్ట్‌తో ఈ కేసులో అరెస్ట్‌ల సంఖ్య.. మొత్తం 10కి చేరింది.వైసీపీ హయాంలో తిరుమలలో లడ్డూ తయారీలో కల్తీకి పాల్పడ్డారన్న ఆరోపణలు తలెత్తిన విషయం అందరికీ తెలిసిందే. 2019 - 2024 మధ్య 20.01 కోట్ల

2 లో

గ్రామీణ పేదలకు అండ సిపిఐ ఎర్రజెండా

- రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతుల ప్రారంభంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర - బాలాయపల్లి : గ్రామీణ పేదలకు నాటికి నేటికి ఏనాటికైనా సిపిఐ ఎర్రజెండానే అండగా నిలబడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి స్పష్టం చేశారు గురువారం బాలాయపల్లి మండలం హస్త కావేరి గ్రామంలో సిపిఐ పార్టీ సభ్యుల క్షేత్రస్థాయి రాజకీయ సైద్యంతికా శిక్షణా తరగతులను పి.బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులు ప్రారంభానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పైబడుతున్న నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో వివక్షత అసమానతలు కొనసాగుతున్నాయని గ్రామీణ పేదల సంక్షేమం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టడం లేదని కేవలం కార్పొరేట్లకు సేవ చేయడమే ప్రధమ ధ్యేయంగా పాలకులు పనిచేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పుట్టినప్పటి నుండి పేదలకు భూములు పంచిన చరిత్ర రైతాంగానికి గిట్టుబాటు ధర కోసం నాణ్యమైన విత్తనాల కోసం పోరాటం చేసిన చరిత్ర దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల పేదల పక్షాన నిరంతరం పోరాటం చేసే పార్టీగా ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా ఉందన్నారు. పాలకులు ఓట్ల కోసం వచ్చినప్పుడు ఉద్యోగాలు ఇస్తామని హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో కూడా నిరుద్యోగ సమస్య పెరిగిపోతున్నదని యువత పెడదారి పడుతున్నదని ఆవేదన చెందారు గ్రామీణ ప్రాంతాల్లో ఒకే కుటుంబంలో ఇద్దరు ముగ్గురు పెళ్లిళ్లు చేసుకున్న పిల్లలు ఉన్న వారికి వేర్లు పోవడానికి సొంత ఇంటి స్థలాలు లేకపోవడం బాధాకరం ముఖ్యమంత్రి చంద్రబాబు

2 లో

దోపిడీ దొంగ దురాగతం

వృద్ధ దంపతులపై కత్తితో దాడి - వృద్దురాలి మృతి - హతురాలు వైసీపీ నేత తల్లి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దోపిడీ దొంగ కిరాతకంగా ప్రవర్తించాడు. వృద్ధ దంపతులపై విచక్షణా రహితంగా కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో వృద్ధురాలు అక్కడే మృతి చెందగా... ఆమె తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. హతురాలు వైసీపీ నేత తల్లి. ఈ విషాదకర ఘటన బుధవారం అర్థరాత్రి తరువాత జరిగింది. ఇదుకు సంబంధించి వివరాలివీ. శ్రీకాళహస్తి మండల వైసీపీ అధ్యక్షులు, ఆక్స్ ఫోర్డ్ కళాశాల అధినేత చెవిరెడ్డి మధుసూదనరెడ్డి తన స్వగ్రామమైన పుల్లారెడ్డికండ్రిగలో ఇటీవల నూతన హంగులతో భవనం నిర్మించాడు. ఈ భవనం ఊరికి చివర పొలాల్లో ఉంటుంది. ఈ ఇంట్లో చెవిరెడ్డి మధుసూదనరెడ్డి తల్లిదండ్రులైన చెవిరెడ్డి మహదేవరెడ్డి (70), జయమ్మ(68) దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి ఇంట్లో సహాయంగా ఉండటానికి పని మనుషులను కూడా ఏర్పాటు

2 లో

మరో అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి) వేంకటేశ్వరస్వామి లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారని సిట్ విచారణలో తేలింది. మొత్తం 48.76 కోట్ల లడ్డూలను తయారు చేయగా.. ఆ లడ్డూల్లో 40 శాతం పామాయిల్, పామ్‌కెర్నల్ ఆయిల్ తో పాటూ ఇతర రసాయనాలతో తయారు చేశారని నిర్ధారణ అయింది. టీటీడీలోని అప్పటి ధర్మకర్తల మండలి నెయ్యి సరఫరా కోసం.. ఉత్తరాఖండ్‌కు చెందిన భోలేబాబా డెయిరీ, తమిళనాడు దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ, తిరుపతి జిల్లా పునబాకలోని వైష్ణవి డెయిరీతో పాటూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన మాల్‌గంగ డెయిరీలకు రూ.250 కోట్లు చెల్లించింది. ఈ డెయిరీల నుంచి మొత్తం 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేశారు. అయితే ఇందులో 68 లక్షల కిలోలు కల్తీ నెయ్యి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వేంకటేశ్వర స్వామి ఆలయంలో రోజూ సుమారు 4 లక్షల లడ్డూలు తయారు చేస్తుంటారు. దీనికోసం 12 నుంచి 13 వేల కిలోల నెయ్యిని వాడాల్సి వస్తుంటుంది. కల్తీ నెయ్యి కేసులో సిట్ అధికా రులు ఇటీవల టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని ప్రశ్నించిన విషం తెలిసిందే. హైదరాబాద్‌లోని వైవీ సుబ్బారెడ్డి నివాసంలో అధికారులు విచారణ చేశారు. అలాగే ఈ కేసులో ఇప్పటికే వైవీ సుబ్బారెడ్డి మాజీ పీఏ చిన్న అప్పన్నను కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు.

శెట్టిపల్లి లేఔట్ పనుల వేగం పెంచండి

(మొదటి పేజీ తరువాయి) సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శెట్టిపల్లి లే అవుట్ డెవలప్మెంట్ పనులకు పూర్తి చేసి అర్హులైన వారికి ప్లాట్లు కేటాయించాలని, లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడానికి సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. శెట్టిపల్లిలో ఆధునిక మౌలిక సదుపాయాలతో కూడిన లేఔట్ నిర్మాణం జరుగుతుందనీ, అందులో రోడ్లు, డ్రైనేజ్, త్రాగు నీటి పైపులు, విద్యుత్, పార్కులు వంటి సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లే అవుట్ డెవలప్మెంట్ పనులను సంబందిత అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేస్తూ జంగిల్ క్లియరెన్స్ పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో తిరుపతి ఆర్డిఓ రాంమోహన్, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవికుమారి, తుడా భూసేకరణ అధికారి సుజన, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి వాణిశ్రీ, సూర్యనారాయణమ్మ, తుడా ఈఈ రవీంద్రనాథ్, ఎస్ఈ కృష్ణారెడ్డి, తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ పేదలకు అండ సిపిఐ ఎర్రజెండా

(మొదటి పేజీ తరువాయి) నాయుడు ఎన్నికలకు ముందు గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామన్న హామీని ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. గ్రామీణ స్థానిక యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సైద్ధాంతికంగా పార్టీ సభ్యులను చైతన్యం చేయడానికి ఈ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని ఆ దిశగా పార్టీ సభ్యులందరూ ఉపయోగించుకోవాలని సూచించారు యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ కె.వి.రమణ సమాజ పరిణామ క్రమాన్ని సిపిఐ పార్టీ విశిష్టతను తెలియజేస్తూ పాఠ్యాంశాన్ని బోధించారు జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ చిన్ని రాజు చిన్నం పెంచలయ్య సామాజిక ఆర్థిక రాజకీయ అంశాలపై పార్టీ సభ్యులను చైతన్య పరిచారు. ఈ శిక్షణ తరగతుల్లో బాలాయపల్లి మండలం కన్వీనర్ పి.మునికృష్ణారెడ్డి శాఖ కార్యదర్శులు బలరామ నాయుడు, మస్తానయ్య , హేమచంద్ర తదితరులు పాల్గొన్నారు.

తిరుమల తరహాలో శ్రీవారి ఆలయం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయ రెండవ ప్రాకారం అభివృద్ధి పనులకు గురువారం ఉదయం 11 నుండి 11.30 గంటల నడుమ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా భూమిపూజ, అద్వేష్టక శిలేష్టకాన్యాసం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన యాగశాలకు శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వేంకటే శ్వర స్వామివారి ఉత్సవర్లను వేంచేపు చేశారు. అనంతరం అర్చకులు చతుర్వేదపారాయణం, నివేదనం, దివ్య సమర్పణ, హెూమం, పూర్ణా హుతి, వేదాశీర్వచనం నిర్వహించారు .మొదటగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యాగశాలకు వేంచేసి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకుల వేద మంత్రాలు, మంళవాయిధ్యాలు, భక్తుల గోవిదంనామస్మరణల నడుమ ముఖ్యమంత్రి పునాది రాయి వేయడంతో ఆలయంలో ద్వితీయ మహాప్రాకారము, చతుర్ద్వార గోపురముల నిర్మాణాము, వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ పవిత్రమైన సంకల్పంతో మన రాజధాని అమరావతిలో తిరుమల తరహాలో శ్రీవేంకటేశ్వర ఆలయాన్ని నిర్మించాలని కృతనిశ్చ యంతో పనులకు భూమి పూజ చేశామన్నారు. కృష్ణా నది ఒడ్డున శ్రీవారి ఆలయాన్ని నిర్మిస్తే అదే మనకు శక్తి నిస్తుందన్నారు. దేవతల రాజధాని అమరావతి ఎలా ఉండేదో, అదే తరహాలో ఇక్కడ శ్రీవారి ఆలయం ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. శ్రీవారికి అప్రతిష్టపాలు చేసే ఏ పనిని చేయనని, శ్రీవారి సన్నిధిలో ఉన్నపుడు పవిత్రంగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా ఓ సామాన్య భక్తునిగా శ్రీవారిని దర్శిస్తున్నానని, గతంలో తప్పు చేసిన వారిని రెండు మూడు తరాల తర్వాత శిక్ష అనుభవించేవారని, ఇపుడు ఈ జన్మలోనే శ్రీవారు శిక్షిస్తున్న సంఘటనలు ఎన్నో చూస్తున్నామన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఉండగా టిటిడిలో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారని, తాను ముఖ్యమంత్రిగా స్విమ్స్ లో ప్రాణదానం స్కీం ను ప్రారంభించామన్నారు. 23 క్లైమోర్ బాంబులు పెట్టినా శ్రీవారు ప్రాణభిక్ష పెట్టారన్నారు. అమరావతిలో 25 ఎకరాల్లో రూ.260 కోట్లతో అమరావతిలో శ్రీవారి ఆలయాన్ని పూర్తి చేసే బాధ్యత టిటిడి తీసుకోవాలని కోరారు. ప్రతి మనిషికి ఆరోగ్యం, సంపద, సంతోషం ఉండేలా పాలన అందిస్తామన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా 29 వేల మంది రైతులు, 33 వేల ఎకరాలను ఇచ్చిన రైతులను అభినందిస్తున్నానన్నారు. అటు తర్వాత, ముఖ్యమంత్రి అమరావతిలోని శ్రీవారి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి ఆలయంలోని ధ్వజస్తంభానికి, నమస్కరించి, స్వామి వారిని దర్శించుకున్నారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ముఖ్యమంత్రికి శ్రీవారి లడ్డు ప్రసాదాలు అందించి శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి చంద్రశేఖర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పలువురు టిటిడి బోర్డు సభ్యులు, అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి వీరబ్రహ్మం, సివిఎస్వో కేవీ మురళీకృష్ణ, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, పలువురు అర్చకులు, శ్రీవారి సేవకులు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

దోపిడీ దొంగ దురాగతం

(మొదటి పేజీ తరువాయి) చేసుకున్నారు. ఇది ఇలా ఉండగా బుధవారం అర్ధరాత్రి తరువాత ఓ దొంగ వీరి ఇంటి వద్దకు వచ్చాడు. వంట గదికి ఉన్న కిటికీని తొలగించి...ఇంట్లోకి ప్రవేశించాడు. హాలులో పడుకుని ఉన్న మహదేవరెడ్డిని మొదట కత్తితో పొడిచాడు. అదేవిధంగా అతనిని బలంగా ముఖంపై కొట్టాడు. మహదేవరెడ్డి చనిపోయాడని భావించి...అతని చేతి వేలుకు పెట్టుకున్న బంగారు ఉంగరం తీసుకోవడానికి ప్రయత్నించాడు. అయితే ఆ ఉంగరం రాక పోవడంతో వదిలేశాడు. ఆ తరువాత పడక గదిలోకి ప్రవేశించి మహదేవరెడ్డి భార్య జయమ్మ నుంచి బంగారు నగలు తీసుకోవడానికి ప్రయత్నించాడు. ఆమె ప్రతిఘటించడంతో విచక్షణా రహితంగా కత్తితో పొడిచాడు. దీంతో ఆమె తుదిశ్వాస విడిచింది. దొంగతనానికి వచ్చిన దుండుగుడు ఆ తరువాత జయమ్మ మెడలోని బంగారు గొలుసు తీసుకున్నాడు. ఆమె చెవుల్లో ఉన్న కమ్మలు మాత్రం అలాగే వదిలేశాడు. ఇంట్లో కూడా ఎలాంటి వస్తువులు ముట్టుకోలేదు. వృద్ధదంపతులు ఇద్దరూ మృతి చెందారని భావించిన దొంగ... తన వచ్చిన దారిలోనే వంట గది కిటికీ గుండా మళ్లీ బయటకు వెళ్లి పోయాడు. పని మనిషి రాకతో...మహదేవరెడ్డి ఇల్లు ఊరి చివర పొలాల్లో ఉండటంతో ఈ దారుణం వెంటనే వెలుగు చూడలేదు. వారి ఇంట్లో పని చేసే ఓ మహిళ గురువారం ఉదయం వచ్చింది. తలుపులు తట్టినా ఇంట్లో అలికిడి రాలేదు. అలా కొద్దిసేపు వేచి చూసిన తరువాత పని మనిషి ఈ విషయం ఊరి వారికి చెప్పింది. దీంతో కొందరు అక్కడకు వచ్చారు. ఆ తరువాత తీవ్రగాయాలతో ఉన్న మహదేవరెడ్డి రోదిస్తూ తలుపు తీశాడు. గ్రామస్థులు పరిశీలించగా జయమ్మ పడక గదిలో హత్యకు గురైనట్లు గుర్తించారు. వారు వెంటనే జయమ్మ కుమారుడు చెవిరెడ్డి మధుసూదనరెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే పుల్లారెడ్డికండ్రిగకు చేరుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో శ్రీకాళహస్తి డీయస్పీ నరసింహమూర్తి తన సిబ్బందితో పుల్లారెడ్డికండ్రిగకు చేరుకున్నాడు. తీవ్రంగా గాయపడిన మహదేవరెడ్డిని చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఆయన నుంచి వాంగ్మూలం నమోదు చేశారు. క్లూస్ టీం ఘటనా స్థలంలో వేలి ముద్రలు సేకరించారు. జయమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.బాగా తెలిసిన వారి పనే...?పుల్లారెడ్డికండ్రిగలో వృద్ధురాలు జయమ్మను హత్య చేయడంతో పాటు ఆమె భర్త మహదేవరెడ్డి కత్తితో పొడిచి...చనిపోయాడని భావించి వెళ్లి పోయిన దొంగ... ఈ పరిసరాలపై బాగా అవగాహన ఉన్న వ్యక్తే అయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మహదేవరెడ్డి దంపతుల గురించి ఈ దొంగకు బాగా తెలిసి ఉంటుందని వారు భావిస్తున్నారు. దొంగతనానికి వచ్చిన వ్యక్తి గురించి మహదేవరెడ్డి పోలీసులకు కీలక సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. దొంగతనానికి వచ్చిన వ్యక్తికి తమ కయ్య పక్కనే కయ్య ఉందని...అతనిని చూస్తే తాను గుర్తిస్తానని మహదేవరెడ్డి చెప్పినట్లు తెలిసింది. ఈ ఘటన తరువాత పుల్లారెడ్డికండ్రిగ గిరిజనకాలనీలో ఓ యువకుడు కనపడటం లేదని చెబుతున్నారు. దీనిని బట్టి ఈదురాగతానికి పాల్పడిన వ్యక్తి స్థానికుడై ఉండవచ్చనే అనుమానం వ్యక్తమవుతోంది.

గరికపాటి... ఇదేందయ్యా..?

- ఆలయ ఉద్యోగులకు వేధింపులు
- ఈవోకు ఓ అర్చకుడు పిర్యాదు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: జనసేన నేత గరికపాటి చంద్రశేఖర్ వ్యవహార శైలి విమర్శలకు తావిస్తోంది. ముక్కంటి ఆలయంలో తనిఖీల పేరుతో నిత్యం ఉద్యోగులను వేధిస్తున్నాడు. ఈయన వేధింపులపై వీరభద్రస్వామి ఆలయంలో విధులు నిర్వర్తించే చందు అనే అర్చకుడు రాతపూర్వకంగా ఈవో బాపిరెడ్డికి ఫిర్యాదు చేశాడు. శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయిప్రసాద్ మిత్రుడు, జనసేన నేత అయిన గరికపాటి చంద్రశేఖర్ తన పరిధి దాటి వ్యవహరిస్తున్నారు. ముక్కంటి ఆలయంతో ఈయనకు ఎలాంటి అధికారిక సంబంధాలు లేవు. అయితే కొట్టే సాయిప్రసాద్ మండలి అధ్యక్షులు అయిన తరువాత గరికపాటి చంద్రశేఖర్ నిత్యం ముక్కంటి ఆలయంలో తిష్ట వేస్తున్నారు. ఆలయంలో వివిధ విబాగాలు తనిఖీ చేస్తున్నారు. ఇందులో భాగంగానే వీరభద్రస్వామి సన్నిధిలో విధులు నిర్వర్తిస్తున్న చందు అనే అర్చకుని ఫోటోలు తీసి వేధించాడు. వీరభద్ర స్వామి సన్నిధిలో ఈయన రాహు-కేతు పూజలు చేస్తున్నాడంటూ బెదిరింపులకు దిగాడు. తాను అలాంటి పూజలు చేయడం లేదని అర్చకుడు విన్నవించుకున్నప్పటికీ గరికపాటి చంద్రశేఖర్ వినిపించుకోలేదు. మండలి అధ్యక్షులు కొట్టే సాయిప్రసాద్ తో చెప్పి... తగిన శాస్తి చేస్తానంటూ హెచ్చరించారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. గరికపాటి చంద్రశేఖర్ తరచూ రాహు-కేతు పూజా మండపాల్లో తనిఖీలకు వెళుతున్నారు. అదేవిధంగా పోటు, అన్నదానసత్రం, స్టోరు, రాహు-కేతు పూజా సామాగ్రి నిల్వ చేసే ప్రాంతాలు తనిఖీలు చేస్తూ ఉద్యోగులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. ఈయన ఏ అధికారంతో తనిఖీలు చేస్తున్నారో ఎవరికీ అంతుచిక్కడం లేదు. మండలి అధ్యక్షులు కొట్టే సాయిప్రసాద్ అండతోనే ఈయన ఇలా చేస్తున్నారనే ఆరోపణ ఉంది. ఇలా చేస్తున్నప్పటికీ ఆలయ అధికారులు ఈయన తనిఖీలకు అడ్డుకట్ట వేయడం లేదు. ఉన్నతాధికారులైనా స్పందించి జనసేన నేత గరికపాటి చంద్రశేఖర్ తనిఖీలకు చెక్ పెట్టాల్సి ఉంది.

అధిక ఓవర్‌లోడ్‌తో...

చెరుకు ట్రాక్టర్లతో తప్పని ఇబ్బందులు

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఎస్ ఆర్ పురం లోని ఎస్ ఎన్ జె షుగర్ ఫ్యాక్టరీకి పుత్తూరు, వెదురుకుప్పం పరిసరాల నుంచి అధిక చెరుకులోడ్లతో కార్వేటినగరం మీదుగా తరలిస్తూ నిత్యం ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. ఎక్కడ వాహనాలు అక్కడ బారులు తీరుతూ గంటలకోది ఇంటికి వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడింది అని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గత సంవత్సరం ఈ చెరుకు అధిక లోడ్ల వల్ల ప్రమాద బారిన పడటమే కాకుండా సామాన్యమైన ప్రజలను సైతం ఆ ప్రమాదాల ఉచ్చులో పడేస్తున్న సంఘటనలు చోద్యం చూస్తు న్నటు అధికారులు వ్యవహరిస్తున్నారు.గత ఒక్కరోజు ముందుగానే ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్వేటి నగరం పుత్తూరు మధ్యలోని కార్వేటినగరం కణం వద్ద ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు మరణించడం జరిగింది.అయినా కూడా కొంచెం కూడా ప్రాణాల మీద భయం లేకుండా ఇతరుల ప్రాణాలాంటే లెక్క లేకుండా ఇతరులు ప్రమాదాల కు గురవుతారేమో అన్న ఆలోచన లేకుండా ? ఇతరుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఉండవలసిన లోడ్డు కంటే అధిక మొత్తంలో ఎక్కువ లోడ్డును ట్రాక్టర్లో , లేదా లారీలలో వేసుకుని ప్రక్కన వెళుతున్న ఇతర వాహన దారులను సైతం భయ బ్రాంతులకు గురి చేస్తూ అధిక ఓవర్ లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ల డ్రైవర్లు ,

సామాన్య వాహనదారులు , ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని గమ్యాన్ని చేరుకోవలసిన పరిస్తితి ఏర్పడింది. ఇలాంటి ట్రాక్టర్లు, లారీలు పైన చర్యలు తీసుకోవలసిన సంబంధిత అధికారులు చూసి చూడనట్టుగా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా అమాయకమైన ప్రజలు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు . అదేవిధంగా చెరుకు లోడ్లు తీసుకెళుతున్న ఫ్యాక్టరీ యజమానులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అధిక లోడ్లతో వస్తున్న వాహనాల వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతుంటే ఫ్యాక్టరీ యజమానులు కూడా పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఫ్యాక్టరీ యజమానులు లాభాలు చూస్తున్నారు తప్ప ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలు కోల్పోతున్న వారిని పట్టించుకోవడం లేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి లోడ్ లు అధికంగా తీసుకెళ్తున్నటు వంటి ట్రాక్టర్ , లారీ ల వంటి వాహనాలపై దృష్టి పెట్టి వారి పై తగిన చర్యలు తీసుకుని భారీ ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

సంస్థాగత నిధుల సేకరణలో ఏస్ ఇంటర్నేషనల్ ముందంజ

విశాలాంధ్ర - చిత్తూరు: అధునాతన న్యూట్రిషన్, డెయిరీ ఇంగ్రెడియెంట్స్ వ్యాపార విస్తరణను వేగవంతం చేయడానికి ఏస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ 35 మిలియన్ అమెరికన్ డాలర్లు (రూ. 305 కోట్లు) నిధులను సమీకరించిందని ఏస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ అధ్యక్షులు సంజీవ్ గోయల్ తెలిపారు. ఈ పెట్టుబడిని నెదర్లాండ్స్ ఆధారిత అభివృద్ధి ఆర్థిక సంస్థ ఎఫ్ఎంఓ, అలాగే రెస్పాన్స్ఎబిలిటీ, ఇన్‌కోఫిన్ మరియు ఫీడ్లిన్ వెంచర్స్ వంటి గ్లోబల్ ఇన్వెస్టర్లు సమకూర్చారన్నారు. ఈ లావాదేవీకి ఇన్‌వాల్ క్యాపిటల్ ప్రత్యేక సలహాదారుగా వ్యవహరించిందని,ఈ తొలి సంస్థాగత నిధుల సమీకరణ, భారత్ న్యూట్రిషన్‌ను ప్రాసెస్ చేసే విధానం, డెలివర్ చేసే విధానం మరియు వినియోగదారులు అనుభవించే విధానాన్ని కొత్త రూపంలో రూపొందించ డానికి ఏస్ చేపట్టిన ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. ఎఫ్ఎంఓ, రెస్పాన్స్ఎబిలిటీ, ఇన్‌కోఫిన్ మరియు ఫీడ్లిన్ వెంచర్స్ నుండి వచ్చిన ఈ మూలధనాన్ని, ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పంలో గ్రీన్‌ఫీల్డ్ పూర్తిగా సమగ్రీకృత డెయిరీ ఇంగ్రెడియెంట్స్ మరియు న్యూట్రిషన్ ఫెసిలిటీ మరియు కాంప్లెక్స్ స్థాపనకు మద్దతు ఇస్తుందని చెప్పారు.ఆసియాలో తొలిసారిగా ప్రవేశపెట్టబడుతున్న అత్యాధునిక పాల పోషకాహార ప్రాసెసింగ్ టెక్నాలజీకి మార్గదర్శకంగా కుప్పం సౌకర్యం ఉంటుంది. ఈ ఆధునిక తయారీ యూనిట్, ప్రపంచవ్యాప్తంగా కొన్ని ఎంచు కున్న సౌకర్యాలలో ఒకటి, అనుకూలీకరించిన, అధిక పనితీరు న్యూట్రిషన్ ఇంగ్రెడి యెంట్స్ ను ఉత్పత్తి చేయగల సామర్థ్యంతో ఉంటుందన్నారు. ఇవి గ్లోబల్ ఫుడ్ మరియు న్యూట్రిషన్ బ్రాండ్ల పరిణామాలను తీర్చగలవు. కొత్త ఆవిష్కరణలకు అనుగు ణంగా రూపుదిద్దబడిన ఈ స్థలం, ఏస్ యొక్క తయారీ విస్తీర్ణాన్ని మరింత బలోపేతం చేస్తుంది. దీని ద్వారా వేగవంతమైన విస్తరణ, కొత్త ఉత్పత్తి వర్గాలలో విభిన్నతను సాధించవచ్చు. భారత్ మరియు ప్రపంచవ్యాప్తంగా అధిక పనితీరు గల, కస్టమర్ అవసరాలకు సరిపోయే న్యూట్రిషన్ ఉత్పత్తుల పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ఇది సహాయపడుతుందని తెలిపారు.అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ పరిసరాల్లో వ్యూహాత్మకంగా నిర్మించబడిన కుప్పం కాంప్లెక్స్, బలమైన రవాణా మౌలిక సౌకర్యాలతో మద్దతుగా, 40,000 పైగా రైతులతో వీటిలో మహిళల శాతం కూడా ఎక్కువగా ఉంటుంది. సమగ్ర సరఫరా భాగస్వామ్యాల ద్వారా పని చేస్తుంది. ఈ విధానం గ్రామీణ జీవనోపాధులను మెరుగు పరుస్తూ, సరఫరాలో లింగ సమానత్వాన్ని ముందుకు తీసుకువస్తుందని చెప్పారు.

దుకాణాల్లో తనిఖీలు.. నిషేధిత పొగాకు ఉత్పత్తులు స్వాధీనం

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో నగరంలో పలు దుకాణాల్లో గురువారం నగర పాలక సంస్థ ఎంహెచ్వో లోకేష్, చిత్తూరు ఒకటవ పట్టణ సీఐ మహేశ్వర్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిషేధిత పొగాకు ఉత్పత్తులను నిల్వ చేసి అమ్ముతున్నారని సమాచారంపై నగరంలోని చర్చివీధి, వేపమానువీధి, సామిరెడ్డి వీధిలో పలు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా నిషేధిత పొగాకు ఉత్పత్తులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 83 బస్తాల నిషేదిత కూల్ లీప్ పొగాకు ఉత్పత్తులను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఎంహెచ్వో తెలిపారు. నిషేధిత పొగాకు ఉత్పత్తులను విక్రయించడం చట్టవిరుద్ధమని, పొగాకు విక్రయాలకు సంబంధించి చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్ర మంలో సానిటరీ ఇన్స్పెక్టర్ లోకనాథం, శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

చేపల చెరువులవల్ల పంచాయితీల ఆదాయం 75 వేలు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం కడపనత్తం పంచాయతీ వెంగంవారిపల్లి పంచాయతీలకు గాను చేపల చెరువుల వేలం వేయడం జరిగినది. ఈ రెండు పంచాయతీ లకు గాను 75 వేల రూపాయల వరకు వేలం రుసుము వచ్చినట్లు బైరెడ్డిపల్లి మండల డిప్యూటీ ఎంపీడీవో నాగార్జునరెడ్డి తెలియజేశారు. ఈ పంచాయతీ పరిసరాలలో ఉన్నటు వంటి చిన్న చెరువులను మాత్రం వేలం వేయడం జరిగిందని, కడపనత్తం పెద్ద చెరువు,బైరెడ్డిపల్లి చెరువు రెండు ఇరిగేషన్ శాఖకు సంబంధించినవి కాబట్టి ఈ రెండు చెరువులను సంబంధిత శాఖవారి ఆధ్వర్యంలో వేలం వేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

విశాలాంధ్ర - పలమనేరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మెడికల్ కళాశాలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పలమనేరులో వైయస్సార్ సిపి ఎంప్లాయిస్, పెన్షనర్స్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు కె. నాగభూషణం మాట్లాడుతూ... ప్రభుత్వం పి.పి.పి. విధానం పై తప్పక పునరాలోచన చేసి ప్రభుత్వమే నిర్వ హించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు, మేధావులు, విద్యార్థులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు . పార్టీ కోటి సంతకాలకు పిలుపునిస్తే అంతకు రెట్టింపుగా సంతకాల కార్యక్రమాలకు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సోమచంద్రా రెడ్డి ఉద్యోగస్తులు పెన్షనర్లు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పార్కింగ్ రుసుమును రద్దుచేయాలి: సిపిఐ

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వాహనాల పార్కింగ్ రుసుమును రద్దు చేయాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్. నాగరాజు,నగర కార్యదర్శి వి సి గోపినాథ్ లు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా కేంద్రమైన చిత్తూరులో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో వైద్యం చేసుకోవడానికి జిల్లా నలుమూలల నుండి వస్తున్న పేషెంట్ల, పేషెంట్ తో పాటు ద్విచక్రాల్లో, ఆటోల్లో, కారు లో తమ ప్రాణాలను కాపాడుకోవడానికి వస్తున్న నిరుపేదలు, సామాన్య, మధ్యతరగతి ప్రజల చేత ప్రభుత్వ ధర్మాస్పత్రిలో పార్కింగ్ ప్రవేశ రుసుము గేటు వసూలు చేయడం చాలా అన్యాయం అన్నారు. ఉమ్మడి జిల్లాలు అయినా అన్నమయ్య జిల్లా, తిరుపతి జిల్లా, చిత్తూరు జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కడ గాని గేటు వసూలు పద్ధతి లేదని కానీ చిత్తూరు ప్రభుత్వ ధర్మాస్పత్రిలో ఇలాంటి పద్ధతిని ప్రవేశా ఎట్టడం ఎంతవరకు సమంజసం అని అధికారులను ప్రశ్నించారు. పక్క జిల్లా తిరుపతి జిల్లాలో పెద్ద హాస్పిటల్ అయినా రుయా ఆసుపత్రిలో కూడా గేటు వసూలు లేదని పేషెంట్లు ను వెంటబెట్టుకొని వారి ప్రాణాలు కాపాడుకోవడానికి అవసర అవసరంగా వెళుతున్న ద్విచక్ర వాహనాలను ఆటోలను గేటు వారు అడ్డగించి సమయాన్ని వృధా చేయడం వల్ల పేషంట్ల ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం ఉందన్నారు. చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ద్విచక్ర వాహనా లకు పార్కింగ్ ప్లేస్ ను కేటాయించి సెక్యూరిటీ కి బాధ్యత అప్పజెప్పా లని డిమాండ్ చేశారు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పార్కింగ్ ప్రవేశ రుసుము పద్ధతిని వెంటనే రద్దు చేయడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటం కార్యక్రమం చేపట్టవలసి వస్తుందని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు కే.మణి, దాసరి చంద్ర, ఎం. విజయ కుమార్ పాల్గొన్నారు.

ఇన్చార్జి ఇన్స్పెక్టర్‌గా నిత్య బాబు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : మండల ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్గా నిత్య బాబు గురు వారం నాడు బాధ్యతలను స్వీకరించారు. ఈస్ట్ సిఐగా వీధులు నిర్వహిస్తు ఎస్పీ ఆదేశాల మేరకు ఈ బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహి స్తున్న ఇన్స్పెక్టర్ వాసంతిని బిటి ఆర్‌బికి బదిలీ చేశారు. ఇన్స్పెక్టర్ నిత్య బాబు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడతానని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోనే వృద్ధాశ్రమంలో కార్వేటి నగరం గ్రామానికి చెందిన కీర్తిశేషులు రాజేశ్వరి పుట్టినరోజు సందర్భంగా గురువారం అతని భర్త బాలు స్వామి కుమార్తె రమ్య, కుమారుడు గిరిధర్, రాస్ వృద్ధాశ్రమ నందు అన్నదానం స్వీట్లు పండ్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రకాష్, వృద్ధులు పాల్గొన్నారు.

చిత్తూరు-వేలూరు రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

మహిళ మృతి, మరో మహిళకు తీవ్రగాయాలు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలం పరిధిలోని చిత్తూరు-వేలూరు ప్రధాన రహదారిపై, సిఎంసి ఆసుపత్రి క్యాంపస్ సమీపంలో గురువారం (27.11.2025) ఉదయం 11.30 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా, మరో మహిళ గాయాలతో బయటపడింది. ఈ ఘటనపై అదే రోజు మధ్యాహ్నం 1.30 గంటలకు పల్లూరు దళితవాడ గ్రామానికి చెందిన బి. రాఘునాథన్ (65) గారు గుడిపాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. దర్యాప్తు ప్రకారం, చిత్తూరు సంతపేటకు చెందిన ఎస్. సాదిక్ తన ఫోర్స్ ట్రావెల్స్ వాహనం (నంబర్: ఏపీ37టిసి5799)ను అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుతూ చిత్తూరు నుండి వేలూరు వైపు వస్తుండగా, ముందుకు వెళ్తున్న ఆటో (నంబర్: ఎపి 03టిహెచ్0540)ను కుడి వైపు నుండి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారు శ్రీలేఖ (37), భర్త: మురుగన్, పల్లూరు దళిత వాడ గ్రామం తలపై తీవ్ర రక్తస్రావం, ఎముకలు విరిగిన గాయాలు. బి. బుజ్జి (45), భర్త: బి. రాఘునాథన్ %-% స్వల్ప గాయాలు. గాయపడిన వారిని వెంటనే అంబులెన్స్‌లో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఉన్న శ్రీలేఖ అదే రోజు మధ్యాహ్నం 12.14 గంటలకు గాయాల తీవ్రతతో మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఫిర్యాదుదారుడు ఆసుపత్రికి చేరుకుని పరిస్థితులను పరిశీలించి, తరువాత పోలీసులకు ఫిర్యాదు అందించారు. ప్రమాదంలో రెండు వాహనాలు కూడా దెబ్బతినగా, డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

స్వామి కార్యం స్వకార్యంలో ఎంఎల్ఏ

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం వెంగంవారిపల్లి గ్రామపంచాయతీ కేంద్రంలో గురువారం మాజీ మంత్రివర్యులు,శాసనసభ్యులు ఎన్ అమర్నాథ్రెడ్డి 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ మొత్తం ప్రతి ఇంటికి తిరిగి రైతన్న నీకోసం కరపత్రాలను అందివ్వడం జరిగినది. ఈ సంద ర్భంగా ఆయన కోసం వేచి ఉన్నటువంటి రైతులను,పార్టీ నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ,కూటమి ప్రభుత్వం రైతుకు అండగా ఉంటుందని, రానున్న ఐదు సంవత్సరాలలో రైతులను రాజులను చేసేందుకు నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్,ఫుడ్ ప్రాసె సింగ్, రైతులకు ప్రభుత్వం నుంచి మద్దతు,పాడి రైతులకు అండ, పెట్టుబడులు పరిశ్రమలు, సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా పయనించే కార్యక్రమాన్ని ప్రవేశపెడు తున్నామని ఆయన తెలియజేశారు. అనంతరం ఎలిమెంటరీ స్కూలు ను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించడం జరిగి నది. ఈ సందర్భంగా పంచాయతీ కేంద్రంలోని పలువురు నాయకులు కార్యకర్తల గృహప్రవేశ కార్యక్రమంలో కూడా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో బ్రాంచ్ మెడల్ సాధించిన మాస్టర్ స్కూల్ విద్యార్థిని ఇషాంక

విశాలాంధ్ర- సత్యవేడు: రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో సత్యవేడు మాస్టర్ స్కూల్ విద్యార్థిని ఇషాంక బ్రాంచ్ మెడల్ సాధించింది. నవంబర్ 25వ తేదీన రాజమహేంద్రవరంలో 69 వ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో విద్యార్థిని ఇషాంక పాల్గొనడంతో తృతీయ స్థానాన్ని సాధించినట్టు స్థానిక కరాటే శిక్షకులు భువనేశ్వర్ పేర్కొన్నారు.అంతకు మునుపు జిల్లాస్థాయిలో జరిగిన కరాటే పోటీల్లో పాల్గొన్న ఇషాంక తన సత్తాను చాటడంతో రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర స్థాయిలో జరిగిన కరాటే పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచి విజయకే తనం ఎగురవేసింది.ఈ సందర్భంగా బ్రాంచ్ మెడల్ సాధించిన విద్యార్థిని ఇషాంకను స్థానిక మాస్టర్ స్కూలు అధినేత శ్రీనివాసులు రెడ్డి గురువారం అభినందించారు.

పిటీషనర్ల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

- నగరి ఆర్డీవో అనుపమ

విశాలాంధ్ర - కార్వేటినగరం : పీజీఆర్ఎస్ కింద ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఉంచు కున్న అర్జీలను సత్వరమే పరిష్క రించి వారికి న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నగరి ఆర్డిఓ డాక్టర్ అనుపమ తెలియజేశారు. ఈ మేరకు ఆర్డిఓ స్థానిక తాసిల్దార్ కార్యాల యంలో గురువారం విచ్చేసి పి జె ఆర్ ఎస్ పిటీషన ర్లతో చర్చించి వారి సమస్యలను తెలుసు కుని రికార్డులను పరిశీలించి రికార్డుల మేరకు వారికి తగు న్యాయం చేస్తామని తెలియజే శారు. పిజిఆర్ ఎస్ కింద ఒకే వ్యక్తి ఫోన్ నెంబర్ పై అన్నూరు మరియు కేఎం పురం లెక్కదా కల భూములకు సంబంధించి 29 మంది దరఖాస్తు చేసుకున్నారు పిటిషనర్ల దరఖాస్తులను పరిశీలించి ఫోన్ చేస్తే ఒకే వ్యక్తి ఫోన్ నెంబర్ ఉన్నట్లు తెలియడంతో పిటీషనలతో పాటు ఫోన్ నెంబర్ గల వ్యక్తిని కూడా కార్యాలయానికి పిలిపించి ఆర్డిఓ విచారించి సమస్యలను ఎవరైతే తెలియజేస్తారో వారి నెంబర్లే పిటిషన్లు నమోదు చేయాలని ఇతర వ్యక్తుల ఫోన్ నెంబర్లు నమోదు చేయకూడదని పిటిషన ర్లకు ఆర్డిఓ సూచించారు పిటిష నర్ల సమస్యలను తెలుసుకుని సత్వరమే పరిష్కరించేందుకు తామంతా కృషి చేస్తున్నామని ఆర్డిఓ ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే నాగరాజు రీ సర్వేడిటీ స్వరూప రాణి సర్వేయర్ మార్ కొండయ్య ఆర్ఐ టి నరసింహులు వీఆర్వో మోహన విలేజ్ సర్వేయర్లు నేతాజీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రభుత్వ విప్ .డాక్టర్. వి.ఎం. థామస్ సూచన మేరకు కార్వేటినగరం మండలం గోపిశెట్టిపల్లి పంచాయతీ పరిధిలో అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు ప్రతి సంవత్సరం ఇస్తున్న 20000/- వేల రూపాయలను వివరించి చెబుతూ రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రతి రైతు ఇంటికి వెళ్లి రైతులకు కరపత్రాలను అందజేసి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గురించి గ్రామంలో రచ్చ బండ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. రైతులకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సోదరులు వడిం గాడు రాజా అన్నారు. ఈ కార్యక్రమంలో ,సింగిల్ విండో ప్రెసిడెంట్ జనార్ధన్ రాజు, క్లస్టర్ ఇంచార్జ్ రాజేంద్ర రెడ్డి, కృష్ణాపురం డ్యాం చైర్మన్ ముని కృష్ణయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు హేమంత్ రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, యూనిట్ ఇన్చార్జులు పొద్దుటూరు రాజా, సోమశేఖర్, సీనియర్ నాయకులు చంగల్ రాయులు, లక్ష్మణ రాజు, గోపాల్ రాజు, రవి రాజు, సురేష్, తంగవేలు, ఏకాంబరం, వడివేలు, అశోక్, మహిళా అధ్యక్షురాలు గంగమ్మ, బూత్ కన్వీనర్ మురుగయ్య, వెటర్నరీ అసిస్టెంట్ కిషోర్, హార్టికల్చర్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథక అమలను పరిశీలించిన ఎంఈఓ

విశాలాంధ్ర - సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని దలవాయి అగ్రహారం మెయిన్ స్కూల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథక తీరుతెన్నులను స్థానిక మండల విద్యాశాఖ అధికారి రవి పరిశీలించారు. గురువారం మధ్యాహ్నం భోజన సమయంలో ఆయన మెయిన్ స్కూల్ను సందర్శించారు. ఈ నేపథ్యంలో పాఠశాల అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించడం జరిగింది. పిల్లలకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి రుచి చూడడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ రవి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. భోజన నాణ్యతలో రాజీ పడొద్దు అన్నారు. అనంతరం పిల్లల హాజరు,మధ్యాహ్నం భోజనం పథకానికి సంబంధించి పాఠశాలకు అందుతున్న బియ్యం,కోడిగుడ్లు వంటి నిల్వ తదితర అధికారులను ఆయన పరిశీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెంచులక్ష్మమ్మకు పలు సూచనలు ఇచ్చారు.

తల్లిదండ్రులకు అవగాహన

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదువు మానేసి అల్లరిగా తిరుగుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు గురువారం అవగాహన కల్పించారు. గిరిజన కాలనీ గాంధీ కాలనీ మొక్కలు చేను గిరిజన కాలనీలలో విద్యార్థుల తల్లిదండ్రులను కలిశారు. పిల్లలు పాఠశాలకు ఎందుకు రాలేదు కారణాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పిస్తూ తల్లులు యొక్క బ్యాంకు ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు,పిల్లలను నిలవకుండా బడికి పంపాలని కోరారు .చదువు యొక్క విలువను గూర్చి వివరించారు. చదువుకుంటే ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని వారికి వివరించారు ఈ బడిబాట కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వాణి, ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, నాదెండ్ల మురళి, దాసులు గ్రామాల వెంబడి తిరిగారు.

రైతున్నలకు అండగా నిలుస్తోన్న కూటమి ప్రభుత్వం

- గత ప్రభుత్వం తప్పిదం...
  ఆర్థిక విధ్వంసం వల్ల ఇబ్బందుల్లో పడ్డ రాష్ట్రం
- రైతులను ఆదుకోవడం...ఏనుగుల దాడుల కట్టడికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి
- అటవీ ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలి
- పంట నష్ట పరిహార చెక్కుల పంపిణిలో ఎమ్మెల్యే అమర్

విశాలాంధ్ర - పలమనేరు : రైతన్నలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తోందని పలమనేర్ శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం పలమనేర్ అటవీ రేంజ్ పరిధిలోని వీ.కోట, బైరెడ్డిపల్లి గంగవరం, పలమనేరు రూరల్ మండలాలకు చెందిన అటవీ ప్రాంత గ్రామాల రైతులకు పంట నష్ట నివారణ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 92 మంది రైతులకు 9.60 లక్షల రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... గత ప్రభుత్వం తప్పిదం వల్ల ఆర్థిక విధ్వంసం జరిగి రాష్ట్రం ఇబ్బందుల్లో కూరుకుపోయింది అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం రైతులకు సంబంధించిన అన్ని అంశాలలో ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని ఆదుకుంటున్నదన్నారు. అందులో భాగంగా ఏనుగుల దాడిలో పంటలు నష్టపోయిన రైతులకు మూడు నెలలలోనే పరిహారపు చెక్కులను అందించడం రైతుల పట్ల ప్రభు త్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తున్నదన్నారు తెలియజేస్తుం దన్నా రు. ఇక ఏనుగుల దాడులను నివారించేందుకు చేపట్టాల్సిన అన్ని రకాల చర్యలను తీసుకోవడం జరిగిందని ఆయన వివరించారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలతో పాటు అటవీ ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన హితవు పలికారు. అటవీ అధికా రుల సలహాల మేరకు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలని పేర్కొన్నారు. ఇలా ఉండగా పంట నష్టపరిహారం తక్షణం అందుతుండటంపై పలు రైతులు ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పరిహారపు చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, టిడిపి నాయకులు సోమశేఖర్ గౌడ్, నాగరాజరెడ్డి,ఆర్బిసి కుట్టిలతో పాటు సబ్ డీఎఫ్వో వేణుగోపాల్, ఎఫ్ ఆర్వో నారాయణ, డిఆర్వో సలా ఉద్దీన్ మరియు సిబ్బందితో పాటు పలువురున్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించాలి

- మొదటి ఎంఈఓ కే.రవీంద్రనాథ్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క సామర్థ్యాలను గుర్తించి వారి సామర్థ్యాలు ప్రకారం విద్యను అందించాలని మొదటి మండల విద్యాశాఖ అధికారి కె రవీంద్రనాథ్ పేర్కొన్నారు మండలంలో నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తరగతి గదిలోకి చదువుతున్న విద్యార్థులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులను కార్వేటినగరం డైట్ కాలేజీ లెక్చరర్ చంద్రకళ ఎఫ్ ఎల్ ఎన్ మార్గదర్శకాలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక అంశాలతో కూడిన సులభమైన వాక్యాలను అర్థవంతంగా చదవగలడం రాయగలడం లాంటివి విద్యార్థులలో సామర్థ్యా లను గుర్తించాలన్నారు. పిల్లలందరికీ భవిష్యత్తు విద్య విజయా నికి అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలు వెలికి తీయాలన్నారు. పిల్లలకు సమాన విద్యావకాశంలో అందించే బాధ్యత ఉపాధ్యాయులదేన్నారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

అవగాహనతోనే ప్రమాదాల నివారణ

విశాలాంధ్ర - గూడూరు : హఠాత్తుగా ప్రమాదాలు జరిగినప్పుడు అక్కడ ఉన్న వారిని ప్రాణాలతో కాపాడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గూడూరు మండలం తుంగపాలెం లో ఉన్న కలర్ షైన్ ఫ్యాక్టరీలో ఏపీ స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో పరిశ్రమ కార్మికులకు అవగాహన కల్పించారు .గూడూరు మండల పరిధిలోని తుంగపాలెం లో ఉన్న కలర్ షైన్ ఫ్యాక్టరీలో ఏపీ స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై కార్మికులకు మాక్ డ్రిల్ నిర్వహించారు . లిక్విడ్ హై లిక్విడ్ ప్రమాదాలు జరిగినప్పుడు ఏమి చేయాలో తెలియజేశారు. అనంతరం డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పరిశ్రమల్లో హఠా త్తుగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆ పరిస్థితుల్లో కార్మికులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగిందని తెలిపారు. అలాగే పరిశ్రమలో కొన్ని మార్పులు చేయాలని సూచించామని వెల్లడించారు. అనంతరం తాసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఫ్యాక్టరీల్లో ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డిజాస్టర్ మేనేజ్మెంట్ ద్వారా అవగాహన కల్పించడం జరిగిందని కార్మికులు విపత్కర పరిస్థితుల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు కార్మికులు డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

22 కెవి లైన్ తగిలి గృహిణికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని కరెంట్ ఆఫీస్ సమీపంలో గల డాక్టర్ విజయచందర్ భార్య ప్రియాంక కు కరెంట్ షాక్ తగిలి అస్వస్థతకు గురి అయినారు. ఈరోజు ఉదయం 9 గంటలకు మిద్దె పైన బట్టలు ఆరువేయడానికి వెళ్ళగా,పైన ఉన్నటువంటి 22 కెవి లైన్ అతి సమీపంలో నుంచి కరెంటు పాస్ అవడం వలన చేతులు కాలిపోవడం జరిగినది. క్షతగాత్రురాలిని హుటాహుటిన తిరుపతి గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించడం జరిగినది. రెండు రోజులకు పూర్వం మండల కేంద్రంలోని ఉర్దూ స్కూల్ నందు చదువుకుంటున్న ఆరవ తరగతి బాలుడు కూడా తమ స్కూలు మిద్దెపైన ఉన్నటువంటి కరెంటు తీగల ద్వారా కరెంటు పాస్ అవ్వడం వలన ఇదే విధమైనటువంటి ప్రమాదానికి గురి కావడం జరిగినది. అతనిని కుప్పం పి ఈ ఎస్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించడం జరుగుతున్నది, కరెంటు ప్రమాదానికి గురి అయిన వారి పరిస్థితి తెలియాల్సి ఉన్నది. మండలంలోని అనేక ప్రదేశాలలో కరెంటు వైర్లు చెట్లకు అనుకుంటూ మనిషి అందుకునే దానికి వీలుగా ఉంటున్నాయి,దీనిపై వార్తాపత్రికలలో కథనాలు వచ్చి ఉన్నవి, బైరెడ్డిపల్లి పాత పంచాయతీ ఆఫీసు ఆవరణ వద్ద,ఎం ఆర్ ఓ ఆఫీసు ఎదుట, గౌనితిమీ పల్లి గుడి ఎదుట,మిట్టపల్లి కి వెళ్లే దారిలో ఉన్నటువంటి ట్రాన్స్ఫారం వద్ద,బైరెడ్డిపల్లి సింగల్ విండో ఆఫీసు వద్ద,ఆలపల్లి గ్రామ నడిబొడ్డున,ఒకటి అని కాదు ఎక్కడపడితే అక్కడ కరెంటు తీగలు అందుకోవడానికి వీలుగా ఉన్నట్లు కనిపిస్తున్నవి. సంబంధిత అధికారులు మ్యాన్ పవర్ లేకనో, ప్రత్యాన్మయలు అందుబాటులో లేకనో, చేసేదేమీ లేనట్లు వ్యవహరిస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు తెలియజేస్తున్నారు.

నిడిగుర్తి సచివాలయానికి డిజిటల్ అసిస్టెంట్ నియామకం

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర-వాకాడు: మంగళవారం విశాలాంధ్ర పత్రికలో ప్రచురించిన నిడుగుర్తి పంచాయతీలో డిజిటల్ అసిస్టెంట్ లేక ఇబ్బంది పడుతున్న తీర ప్రాంత ప్రజలు అన్న కథనానికి స్పందించిన వాకాడు ఎంపీడీవో సాయి ప్రసాద్ వాకాడు డిజిటల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న మల్లికార్జున్ నీ నిడుగుర్తి డిజిటల్ అసిస్టెంట్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో సమస్య ఎంపీడీవో దృష్టికి వెళ్లిన వెంటనే సమస్యను పరిష్కరించడంతో తీర ప్రాంత ప్రజలు ఎంపీడీవో పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

రెండవ ఎంఈఓ ఆవల ముని సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని నీర్పా కోట గ్రామంలో మండల ప్రాథమిక ఆదర్శ పాఠశాల ను రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం పరిశీలించారు. విద్యార్థులతో విద్యా విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, మెనూ ప్రకారం విద్యార్థులకు పెట్టే భోజనం వంట చేయడం గుర్చి వివరాలు తెలుసుకున్నారు వంటగదిని పరిశీలించారు గదిలోని సామాగ్రి తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయానికి విద్యార్థులు భోజనం పరిశీలించారు. అనంతరం ప్రతిరోజు మెనూ ప్రకారం పృష్టికమైన భోజనం పెట్టాలని వివరించారు. బియ్యం నాణ్యత తాజా కూరగాయలతో విద్యార్థులకు భోజనం పెట్టాలని ఉపాధ్యాయులు ఆదేశించారు. పాఠశాలలో డైట్ విద్యార్థిని విద్యార్థులకు విద్యా ప్రమాణాలు గుర్చి వివరించారు. అనంతరం నెలవాయి పరిషిత్ పాఠశాలలో పాఠశాల కమిషనర్ వెబ్ మీటింగ్ సిఆర్‌సి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహణలో పాల్గొన్నారు. కమిషనర్ సూచనలు పాటించాలని వివరించారు.

రత్నమ్మకు ఎమ్మెల్యే దంపతులు నివాళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మాతృమూర్తి చింతకుంట రత్నమ్మ బుధవారం పరమపదించారు. ఎంపీ స్వగ్రామం కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం పొట్లదుర్తి గ్రామంలో గురువారం అంత్యక్రియలు జరిగాయి. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఆయన సతీమణి రిషితారెడ్డి అక్కడికిచేరుకుని రత్నమ్మ పార్ధీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

కోటి మొక్కలు నాటించాలని సైకిల్ యాత్ర

విశాలాంధ్ర-గంగాధరనెల్లూరు: పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కోటి మొక్కలు నాటించాలని సదుద్దేశంతో ఐదు సంవత్సరాలుగా ప్రపంచమంతట చెట్ల పెంపకం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కోయంబత్తూరు కు చెందిన ముత్తు సిల్వన్ సైకిల్ యాత్రలో భాగంగా గురువారం గంగాధర నెల్లూరు చేరుకున్నారు. ఆయనను ఎంపీడీవో మనోహర్ గౌడ్, టీడీపి మండల పార్టీ అధ్యక్షులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఆరోగ్యంగా తన లక్ష్యాన్ని పూర్తిచేయాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొని తమ అభినందనలు తెలిపారు.

పుత్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎన్‌జేఎస్ కొరత తీర్చాలి

సిపిఐ పుత్తూరు మండల కార్యదర్శి డి మహేష్ డిమాండ్

విశాలాంధ్ర-పుత్తూరు: సిపిఐ పట్టణ కార్యదర్శి డి.మహేష్ మాట్లాడుతూ పుత్తూరు. సబ్ రిజిస్టర్ కార్యాలయం లో ఎన్‌జేఎస్ కొరత తీవ్రంగా ఉందని చుట్టుపక్కల ప్రాంతాల్లో అవిలీలుగా లభించే ఎన్‌జెఎస్ పుత్తూరులో మాత్రం ఎందుకు దొరకడం లేదని అర్థం కావడం లేదని దానివల్ల నోటరీ కావలసినవారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఒకరి ద్దరు వద్ద ఉండిపోవడం వలన రేట్లు విపరీతంగా ఉంటున్నాయని ఆఫీసులోనే ఒక సిబ్బంది ద్వారా అందుబాటులోకి తీసుకు రావాలని రాజకీయ పలుకుబడి కలిగిన వారికే ఎన్ జే ఎస్ ఇస్తున్నారు. రిజిస్ట్రేషన్ చలానా కూడా వెనుకల కట్టుకోవడం వలన కమిషన్లు ఎక్కువగా మోతాదులో వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది కావున సబ్ రిజిస్టర్ ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు అందుబాటులో స్టాంపులు కొరతను తీరుస్తారని కోరుచున్నాము. ఈ కార్యక్రమం లో కృష్ణారెడ్డి, అనబు పాల్గొన్నారు.

డిసెంబర్‌లో కలెక్టరేట్ ముట్టడి: మామిడి రైతు సంఘం

విశాలాంధ్ర-పలమనేరు: మామిడి రైతుల డిమాండ్ల సాధనకోసం డిసెంబరు నెలలో కలెక్టరేట్ ముట్టడి నిర్వహించనున్నట్లు జిల్లా మామిడి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి తెలిపారు. గురువారం పట్టణంలో మామిడి రైతు సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మామిడి రైతును గుజ్జు పరిశ్రమలు ఒక వైపు, అడవి జంతువులతో ఒక వైపు, ఏనుగులు ఒక వైపు తీవ్రంగా నష్టం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 84 ధర సాధన కోసం పోరాటాలు చేయాల్సి వస్తోందన్నారు. మండల కమిటీ కన్వీనర్ గా ఉమాపతి నాయుడు, కమిటీ సభ్యులు గా సుబ్రమణ్యం నాయుడు, చెంగల్రాయ నాయుడు, పురుషోత్తం నాయుడు, సుబ్రమణ్యం, జహీర్, గురుమూర్తి శెట్టి, వాసు, లోకనాథ్ నాయుడు, గోవిందా నాయుడు, భాస్కర్ నాయుడు లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

విశాలాంధ్ర- గూడూరు: గూడూరు ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని గూడూరు ప్రజా సమితి నాయకులు కోడూరు మీరా రెడ్డి పేర్కొన్నారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని కోడూరు మీరా రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు మహిళల ముఖా ముఖి కార్యక్రమంలో గూడూరు ను నెల్లూరు జిల్లా లో కలుపుతామని హామీ ఇచ్చారని, ఆ హామీ ను ఇప్పటి వరకు నెరవేర్చలేదు అన్నారు. అదేవిధంగా మంత్రి నారా లోకేష్ యువగళం పాద యాత్రలో గూడూరు ను నెల్లూరు జిల్లా లో కలుపుతామని హామీ ఇచ్చారని, ఆ హామీని మరిచి ఎందుకు కాలయాపన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇకనైనా త్వరిత గతిన గూడూరు ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి లేదా నెల్లూరు జిల్లా లో కలపాలని తెలిపారు. లేని పక్షంలో అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు ,ప్రజలతో కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అన్ని వర్గాలు ప్రజలు మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని కూడా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ రెడ్డి, మహేంద్ర, చంద్రయ్య, రాఘవ రెడ్డి, కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక...

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: వరదయ్యపాలెంలో కళ్యాణ మండపం ప్రజాధర్బార్ కార్యక్రమం జరుగునుగౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు యువనాయకులు లోకేష్ ఆదేశాలు మేరకు సత్యవేడు నియోజకవర్గం - వరదయ్యపాలెం మండలంలోని కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు ప్రజాధర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది కనుక మండలంలోని ప్రజలు పై కార్యక్రమంలో పాల్గొని సమస్యలను తెలియచేయవలసిదిగా కోరడమైనది.

వరదయ్యపాలెం మండలంలో ఉన్న రోడ్లకు మహర్దశ

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: చిన్నపాండూరు నుండి వరదయ్యపాలెం రోడ్డు పాండూరు మీదుగా అత్యంత ముఖ్యమైన రోడ్డు పునర్నిర్మాణం పనులకు ప్రభుత్వం రూ. 300 లక్షలు (రూ. 3 కోట్లు) మంజూరు చేసింది. ఈ రోడ్డు పనుల కోసం టెండర్ ప్రక్రియ రాబోయే 30 రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా కింది ప్రాంతాలలో సిమెంట్ కాంక్రీట్ రోడ్డు: పాండూరు గ్రామంలో: 400 మీటర్ల, చెన్నవారిపాళెం గ్రామంలో: 100 మీటర్ల, శివాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు: 800 మీటర్ల పొడవు.. గోవర్ధనపురం కాజ్‌వే మరమ్మత్తులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది, కాంక్రీట్‌తోపటిష్టంగా మరమ్మత్తు. ప్రస్తుత ప్రభుత్వ ఆర్థిక పరిమితుల కారణంగా, ఈ ప్రాంతంలో ప్రతిపాదించిన ఎత్తు పెంచే వంతెన (హై లెవల్ బ్రిడ్జి) నిర్మాణానికి సంబంధించిన నిధులు వచ్చే ఆర్థిక సంవత్సరంలో మాత్రమే మంజూరయ్యే అవకాశం ఉంది. ఈ ముఖ్యమైన రోడ్డు పనులు మరియు మరమ్మతులకు నిధులు మంజూరు చేయడంలో కృషి చేసిన శంకర్ రెడ్డికి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేచే హోటల్ శ్రీవిద్దాత్ ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని జయరామరావువీధిలో నూతనంగా నిర్మించిన హోటల్ శ్రీవిద్దాత్‌ను గురువారం ఉదయం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి, దంపతులు రిబన్ కట్ చేసి ప్రారంభించారు. హోటల్ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ముక్కంటి ఆలయానికి ప్రతి నిత్యం పెద్దసంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో స్థానికులు, భక్తులకు రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారం అందించే విధంగా విద్దాత్ హోటల్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. శ్రీకాళహస్తి అభివృద్ధి పథంలో సాగే విధంగా హోటల్ వ్యాపారం బాగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి, నాయకులు, హోటల్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఇసుజు విరాళం

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా, కెవిబిపురం మండలంలోని కళతూరు తదితర గ్రామాల ప్రజలు ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల తీవ్ర ముంపునకు గురైన నేపథ్యంలో, వారి అవసరాల కోసం ఇసుజు మోటార్స్ సంస్థ ముందుకు వచ్చింది. బాధితులకు ఉపయోగపడాలని 100 టేబుల్ ఫ్యాన్‌లను ఆ కంపెనీ ప్రతినిధులు గురువారం జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్‌కు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంలో కలెక్టర్ ఇసుజు సంస్థకు అభినందనలు తెలుపుతూ ఈ ఫ్యాన్‌లను బాధిత గ్రామాల ప్రజలకు త్వరితగతిన పంపిణీ చేస్తామని తెలిపారు.

టీడీపీ నాయకులకు వైసీపీ నాయకులు సవాల్

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు మున్సిపల్ సర్వసభ్య సమావేశం వైసీపీ, టీడీపీల మధ్య నిప్పు రాజేస్తోంది. ఈ నెల 25న జరగాల్సిన మున్సిపల్ సమావేశానికి వైసీపీ కౌన్సిలర్ల గైర్హాజరుపై టీడీపీ నాయకులు మాట్లాడుతూ.... అక్రమాలు బయటపడతాయని సమావేశానికి రాలేదని ఆరోపించారు. దీంతో వైసీపీ నాయకులు స్పందిస్తూ..... వైసీపీ కార్యాలయం లో పట్టణ కన్వీనర్ హేమంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తమ పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మీరు అధికారంలో ఉన్నారని మేము అక్రమాలు చేసి ఉంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దమ్ముంటే వైసీపీ నాయకుల అవినీతి రుజువు చేయాలని సవాల్ చేశారు. అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 26 వార్డులను వైసీపీ పార్టీ కైవసం చేసుకుంటుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్లు మురళీకృష్ణ, మండి సుధా, శ్యామ్ సుందర్ రాజ్, రహీం బాషా, హైదర్, హేమంత్ కుమార్, నాగరాజు, రమేష్ రెడ్డి, కోదండ రామయ్య, రవి, పయాజ్ తదితరులు పాల్గొన్నారు

బాల్య వివాహ్ ముక్త్ భారత్‌కు కృషి చేద్దాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బాల్య వివాహ్ ముక్త్‌కు కృషి చేద్దామని శ్రీకాళహస్తి పురపాలకసంఘ కమిషనర్ భవానీ ప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలోని పురపాలకసంఘ కార్యాలయంలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ, ప్రగతి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోడపత్రికలను ఆవిష్కరించారు. సీడీపీవో శాంతి దుర్గా మాట్లాడుతూ వంద రోజుల కార్యాచరణ దేశ భవిష్యత్తును మార్చే శక్తి ఉందన్నారు. ఎంఈవోలు బాలయ్య, భారతి, డిప్యూటీ తహసీల్దారు ఆదిల్, చందమామల కోటయ్య, ప్రగతి జిల్లా కోర్డినేటర్ రాజారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు సామాజిక అవగాహన అవసరం

విశాలాంధ్ర-పాకాల: విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక సేవ సామాజిక అవగాహన అవసరమని ప్రభు త్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ తెలిపారు. గురువారం పాకాల మండలంలోని ఇరం గారి పల్లి గ్రామపంచాయతీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల యన్.ఎస్.ఎస్ విద్యార్థులు వారం రోజులపాటు నిర్వహించిన సేవా కార్యక్రమాల ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక సేవ చాలా అవసరమని, సామాజిక అవగాహన కల్పించడం కోసమే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మాసలామణి, అధ్యాపకులు ఆదిశేఖర్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనెల 29న ఆటల పోటీలు

విశాలాంధ్ర-గూడూరు: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియంలో ఈనెల 29న ఉపాధ్యాయులకు క్రికెట్, ఉపాధ్యాయినీకు త్రో బాల్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు పత్రిక ప్రకటనలో గూడూరు మండల విద్యాశాఖాధికారులు రవీంద్ర బాబు, కాంచన, కోఆర్డినేటర్ భాస్కర్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

క్లీన్ అండ్ గ్రీన్ పై శిక్షణ

విశాలాంధ్ర-చిట్టమూరు: మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో గురు వారం 'థీమ్ 5 క్లీన్ అండ్ గ్రీన్' అంశంపై వివోఏలకు ఎంపీడీవో ఉమామహేశ్వర రావు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉండాలంటే పంచాయతీ సిబ్బంది తోపాటు డ్వాక్రా సంఘాలు, అందులోని సభ్యులు సహకరిం చాలన్నారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గున్నయ్య, వివో ఏలు మరియు సిఆర్పి సభ్యులు పాల్గొన్నారు.

కోటిగుంట గిరిజన కాలనీలో భారీ అన్నదానం

విశాలాంధ్ర-చిట్టమూరు: మండల పరిధిలోని మల్లాం పంచా యతీ కోటిగుంట గిరిజన కాలనీలో గురువారం వివేకానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, మరియు అంగన్వాడి పిల్లలకు, గ్రామస్థులకు సుమారు 100 మందికి పైగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి దుబాయ్ లో ఉంటున్న విద్యాసాగర్ ధాతగా వ్యవహరించారు. టిఎంఆర్ ప్రిన్సిపల్ రహముంతుల్లా సహకారంతో ఎన్నారైల ఆర్థిక సహాయంతో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించే దిశగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఆశ శ్రీనివాసులు, హెచ్ఎం పద్మజ పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులపై చర్యలు చేపట్టండి

మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు కౌన్సిల్ అత్యవసర సమావేశం కమిషనర్ మధుసూదన్ రెడ్డి నిర్వహించారు ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ హలీం భాష అధ్యక్షత వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను కౌన్సిల్ అజెండాలో ఏర్పాటు చేయడం జరిగిందని అజెండాలో ఉన్న అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించాలని కోరడం జరిగింది కౌన్సిల్ సభ్యులు అజెండాలో ఉన్న అన్ని అంశాలను ఆమోదించారు కౌన్సిల్ సభ్యులు ఎన్ఎస్ పేట నందు కాలువలు శుభ్రపరచలేదని దీనివలన దోమల పెడితే ఎక్కువ వార్డులో ఉన్న ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని మాట్లాడారు. అదేవిధంగా ఇంకొక సభ్యురాలు మాట్లాడుతూ మా వార్డు నందు కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున చిన్న పిల్లల సైతం ఇంటిలో నుండి బయటకు రాలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కాబట్టి కుక్కల నివారణ కొరకు చర్యలు చేపట్టాలని సభ్యురాలు కోరారు అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ప్రజలకు చేరువ అయ్యేవిధంగా అనేక మందికి ఉద్యోగాలు కల్పిస్తూ సచివాలయ వ్యవస్థను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుని రావడం జరిగిందన్నారు. కానీ సచివాలయంలో ప్రజలు వారి సమస్యలు చెప్పుకోవడానికి వెళితే అధికారులు మాత్రం పట్టించుకోకుండా సెల్ఫోన్లో మాట్లాడుకుంటూ కాలయాపన చేస్తున్నారన్నారు ప్రజా సమస్యలు పట్టించుకోని సచివాలయ ఉద్యోగులపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని చైర్మన్ కోరారు అదేవిధంగా స్వచ్ఛభారత్ చైర్మన్ పట్టాభిరామ్ పుంగనూరు పరిచయంలో భాగంగా ముడుప్ప సర్కిల్లో అక్రమంగా ఏర్పాటు చేసిన దుర్మానాలను తొలగించాలని తెలియ జేయడం జరిగిందన్నారు కాబట్టి వాటిపై చర్యలు చేపట్టే విధంగా కమిషనర్ చొరవ చూపాలని కోరారు సభ్యులు మాట్లాడిన విషయంపై స్పందించిన కమిషనర్ మధుసూదన్ రెడ్డి సభ్యులు తెలిపిన అన్ని అంశాలను నమాజ్ చేసుకోవడం జరిగిందని వెంటనే చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొండవీటి నాగేంద్ర మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

భూపతి మరణం బాధాకరం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చిత్తూరు జిల్లా, కుప్పం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో అత్యంత కీలకమైన నాయకుడి గా గుర్తింపు పొంది, ప్రమాదవశాత్తు మరణించిన భూపతి భౌతికకాయానికి కుప్పంలోని వారి స్వగృహంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి గురువారం రామకుప్పం మండలంలోని వారి స్వగృహంలో భూపతి మృతదేహా నికి నివాళులు అర్పించారు. తమకు తీవ్రమైన భావోద్వేగానికి గురిచేసిందని, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ భూపతి ని కోల్పోవడం అటు తెలుగుదేశం పార్టీకి, ఇటు వన్నెకుల క్షత్రియ సమాజానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం మున్సిపాలిటీ చైర్మన్ సెల్వ రాజు, వన్నెకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, కె.ఎం. వేణుగోపాల్, సెల్వం, రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకటరమణ, రామకుప్పం మండలం వన్నెకుల క్షత్రియ సంక్షేమ సంఘం అధ్యక్షులు జయన్న, కుప్పం మున్సిపాలిటీ వన్నెకుల క్షత్రియ అధ్యక్షులు నాగేంద్ర, కుప్పం సింగల్ విండో అధ్యక్షులు కృష్ణమూర్తి, కుప్పం తిరుపతి గంగమ్మ దేవస్థానం డైరెక్టర్ శరవణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్నదానం

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం పనపాకం పంచాయితీ అరిగిలవారిపల్లి కి చెందిన దలవాయి మునిరత్నం సంవత్సరీకరణ సందర్భంగా పనపాకం పేట మోడల్ ప్రాథమిక పాఠశాల, అరిగిలవారిపల్లె లోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థు లకు అన్నదాన వితరణ (తిథి భోజనం) ఏర్పాటు చేశారు. అరిగిలవారిపల్లెకు చెందిన, మాజీ జూపార్క్ డైరెక్టర్ దలవాయి మణి యాదవ్ తండ్రి దలవాయి మునిరత్నం మృతి చెంది నేటికి 11వ నెల సందర్భంగా కుటుంబ సభ్యులు, అరిగెలవారిపల్లి, పనపాకం పేట లోని ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులందరికీ భోజనము ఏర్పాటు చేశారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అరిగిల రామచంద్రయ్య, పనపాకం హైస్కూల్ మాజీ ఎస్ఎంసి చైర్మన్ పానేటి చెంగల్రాయులు, రెడ్డప్ప రెడ్డి, సురేష్ యాదవ్, శేషాద్రి,పనపాకం పేట మోడల్ ప్రాథమిక పాఠశాల హెచ్ యం సురేష్ బాబు, అరిగిలవారిపల్లె, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, అనుసూయ పాల్గొన్నారు.

అనుకూల సమయం ఇదే

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా పేదలకు అందిస్తున్న గృహ నిర్మాణానికి అనుకూల సమయం ఇదే అధికారులు సహకరించాలని ఎఎంసి చైర్మన్ జ్యోతి సుధాకర్ నాయుడు గురువారం ఎంపీడీవో వెంకట రత్నమ్మ కోరారు ఈ సందర్భంగా ఎంపీడీవో తో ఆయన మాట్లాడుతూ మండలంలోని 28 పంచాయతీలలో కులమతాలకు అతీతంగా గృహాలు లేని అర్హులకు గృహాలు మంజూరు కొరకు నమోదు చేసుకొనుటకు ప్రత్యేక దృష్టితో గృహ నిర్మాణ సంబంధిత అధికారులను లేదా ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఏర్పాటు చేసి ఈ నెల 30 వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి వివరించాలన్నారు. ముఖ్యంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా పేదలకు సహాయం అందించాలని వెల్లడించారు.

ఎలక్టోరల్ రివిజన్-2026పై సీఈఓ సమీక్ష

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ఎలక్టోరల్ రోల్స్, ఓటర్ మ్యాపింగ్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 సన్నాహక పనులపై రాష్ట్ర సీఈఓ వివేక్ యాదవ్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, డిఆర్ఓ నరసింహులు, ఆర్డిఓలు రామమోహన్, భాను ప్రకాష్ రెడ్డి, కిరణ్మయి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఈడిటిలు, ఈఎస్ఏలకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని, ఓటర్ మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు. కొత్త పోలింగ్ కేంద్రాలకు బిఎల్ఓల నియామక ప్రతిపాదనలు పంపిస్తున్నామని, బిఎల్ఓలకు ఐడి కార్డుల పంపిణీ పూర్తయిందని చెప్పారు. ఫార్మ్స్ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

పీజీ పేమెంట్, స్పాన్సర్డ్ క్యాటగిరి అడ్మిషన్లు

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పి.జి. కోర్సులో చేరదలచిన విద్యార్థులు పేమెంట్ అండ్ స్పాన్సర్డ్ కేటగిరి అడ్మిషన్స్ కొరకు పి.జి. సెట్ 2025 లో అర్హత సాధించి ఏ కోర్సులో చేరని విద్యార్థులు అర్హులని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. అడ్మిషన్ ప్రక్రియకు సంబంధించిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లు మరియు కోర్సు ఫీజుతో హాజరుకావాలని తెలిపారు. ఈ కేటగిరిలో అడ్మిషన్స్ పొందిన విద్యార్థులకు ఎటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ వర్తించదు. ఎంపిక ప్రక్రియ ర్యాంకు ప్రాధాన్యత పై ఆధారపడి ఉంటుంది. ఎం.ఏ, ఎం.కామ్, ఎం.యస్సీ కోర్సులలో అడ్మిషన్ పొందడానికి డిసెంబరు 1వ తేది ఉదయం 10 గంటలకు డి.ఓ.ఎ. కార్యాలయంలో హాజరుకావాలని తెలియ జేశారు. మరిన్ని వివరాలకు 0877-2248589 ను సంప్రదించగలరు.

బీజేపీలోకి ప్రముఖ వ్యాపారవేత్త లోకేష్ యాదవ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి లో ప్రముఖ వ్యాపారవేత్త... అవినీతి మచ్చలేని నేత... బీసీ వర్గాల్లో మంచి పట్టున్న నేత... శాంతి, సహనానికి మారు పేరు అయిన లోకేష్ యాదవ్ గురువారం బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఈయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ యాదవ్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి బీజేపీలో చేరానని చెప్పారు. ప్రపంచ దేశాలు గర్వించదగ్గ నాయకుడు నరేంద్ర మోదీ అని ఆయన అన్నారు. కాగా వైసీపీ హయాంలో లోకేష్ యాదవ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టరుగా పని చేశారు. కాగా లోకేష్ యాదవ్ బీజేపీలో చేరడంతో శ్రీకాళహస్తిలో ఆ పార్టీ మరింత బలం పుంజుకోనుంది. లోకేష్ యాదవ్ నిర్ణయం వైసీపీకి చాలా నష్టం చేకూరే అవకాశం ఉంది. బీజేపీలో చేరిన లోకేష్ యాదవ్‌ను పలువురు అభినందించడం తో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

చిత్తూరు జిల్లాకు భారీ వర్ష సూచన

విశాలాంధ్ర-శాంతిపురం: శాంతిపురం మండలంలో రాబోవు 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురవనున్నట్లు మండల తహసిల్దార్ ప్రకాష్ బాబు తెలియజేశారు. ఈ రెండు రోజులు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ప్రత్యేకించి వర్షాలు పడే సమయంలో ఇంటి బయటకు రారాదని తెలియజేశారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం తీవ్రవాయుగుండంగా బలపడే నేపథ్యంలో ఈ ప్రభావం చిత్తూరు జిల్లా మొత్తం ఉంటుందని, ఆంధ్రప్రదేశ్ ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించడం జరిగినదని తెలిపారు.

ముక్కంటి సేవలో దేవాంగ సంఘం నేత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం నర్సాపురంకు దేవాంగ సంఘం నేత, శ్రీ సాయి చిల్డ్రన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ దేశెట్టి శ్రీనివాసులు కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఏపీ దేవాంగ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షులు పులి రామచంద్ర వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

తవనంపల్లి మండలంలో నేడు ప్రజా దర్బార్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నేడు తవనంపల్లి మండలంలో ప్రజాదర్బార్ జరుగుతుందని తవణంపల్లి మండలం టిడిపి పార్టీ కార్యాలయంలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని కార్యక్రమమునకు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పర్యవేసిస్తున్నారు. మండలంలో ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో సమర్పించాలని పూతలపట్టు శాసనసభ్యులకు సమర్పించాలని టిడిపి మండల పార్టీ కన్వీనర్ వెంకటేశ్వర చౌదరి తెలియజేశారు.

టిడిపి మండల అధ్యక్ష పదవి ఎస్సీ కులాలకు ఇవ్వాలి

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని స్థానిక శ్రీనివాస కళ్యాణ మం డపంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు రవి నాయుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు మండలంలో అధ్యక్ష పదవికి ఏడు మంది దరఖాస్తులు చేసుకున్నారు చౌడేపల్లి మండలంలో 30 సంవత్సరాలుగా ఎప్పుడు పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకుంటా పదవి ఇప్పుడు ఏడు మంది పోటీ పడడంతో మండలంలో తెలుగుదేశం పార్టీలోనే చీలికలు మొదలయ్యా యని అంటున్నారు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, లక్ష్మీపతి రాజు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలను ఇవ్వాలి

ఏపిఎమ్ టి.ధనంజయ రెడ్డి

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం మండలం పరిధిలో ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం మహిళా శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో ఏపిఎం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేతన 4.ఓ జండర్ అదారిత వివక్షత కు వ్యతిరేకం మొదటి వారం మూడవ రోజుగ్రామాలలో ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలను ఇచ్చే ఉపాధి మార్గాలు (ఉదా: స్త్రీలు కూడా సాంకేతిక, వ్యవసాయ, వ్యాపార రంగాల్లో పాల్గొనడం).గుర్తించటం మరియు వారి ఆర్థికబివృద్ధికి ఉన్న అడ్డంకులు వాటిని అధిగమించటంలో ఏమి చేయాలి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పధకాలు ,బ్యాంకింగ్ సేవలు, మార్కెటింగ్ సౌకర్యాలు గురించి స్వయం సహాయక సంఘ సభ్యులందరికీ అవగాహన కల్పించటం జరిగింది. ఎంపిడిఓ కార్యాలయం నుండి సముదాయం బైపాస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టిన నినాదాలు చేస్తూ ప్రజలందరికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ అరుణ, ఏపిఎం టి.ధనంజయ రెడ్డి, సిసి నాగేంద్రరావు, అరుణ్ కుమార్, నిమ్మి, రాజేశ్వరి, అకౌంటెంట్ మల్లిక, అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు, వి ఓ ఏ లు, లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

వన్నెకుల క్షత్రియ రాష్ట్ర డైరెక్టర్ అకాల మరణం పట్ల సీఎం విచారం

విశాలాంధ్ర-రామకుప్పం: రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ భూపతి అకాల మరణం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మరియు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం భూపతి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులతో వారు మాట్లాడుతూ విద్యుత్తు తీగలు తగిలి అక్కడికక్కడే కుప్పకూలి మృతిచెందిన సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారని అదేవిధంగా మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారని ప్రమాదవశాత్తు విద్యుత్ తీగల తగిలి మృతి వార్త తమను తీవ్రంగా కలచివేసింద న్నారు. అదే విధంగా పార్టీ కి వీరాభిమాని అయిన భూపతి సేవలను గుర్తు చేసుకుంటూ వీర్నమల పంచాయతీ పరిధి లో వార్డు మెంబర్ గా పంచాయతీ ప్రజలకు తమ సేవలు అందించిన గ్రామ పార్టీ అధ్యక్షుడిగా సేవలందించారని ఆయన అకాల మరణానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ భూపతి అంత్యక్రియలులో పాల్గొని భావోద్వేగానికి గురైనారు. పాడే మోసి అంత్యక్రియల్లో తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం మరియు ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ భూపతి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ మండలాధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, గ్రంథాలయాల అభివృద్ధి డైరెక్టర్ మునస్వామి, సింగిల్ విండో మాజీ చైర్మన్ సీతాపతి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, గంట్లప్ప గౌడు, కృష్ణ నాయక్, కామరాజ్ నాయక్, మహమ్మద్ రఫీ, రామకృష్ణప్ప ఐటీడిపి మండల అధ్యక్షుడు సురేష్ ఆదిల్ బాషా, చంద్ బాషా, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-వడమాలపేట: ఎయిడ్స్ వ్యాధికి చికిత్స లేదని, వ్యాధి నివారణకు జాగ్రత్త తీసుకోవాలని డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. సి.టి.ఆర్ నెత్తం గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరు ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపును నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అనేది అనేక రోగాల కలయిక అని, ఎయిడ్స్ వ్యాధి వస్తే రోగనిరోధక శక్తి తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోవిందపాలెం ప్రైమరీ ఆరోగ్య కేంద్రం డాక్టర్ కె.ఆర్. రమేష్ మాట్లాడుతూ అక్రమ సంబంధాలు, కలుషిత రక్త మార్పిడి, తల్లి నుండి శిశువుకి, ఒకరు వాడిన బ్లేడ్లను సిరంజిలను మరొకరు వాడినప్పుడు ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి చెందుతుందని, కనుక ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ కే.శ్రీనివాసులు వి.బాబురావు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఏం.సరోజ, కే.లక్ష్మీ ప్రసన్న, నాగరాజు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

సరోజమ్మ కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి పరామర్శ

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు రూరల్ మండలం గొల్లపల్లి గ్రామం నందు వైఎస్ఆర్సిపి కార్యదర్శి బాలహేమ భూషణ్ తల్లి బోడుగల సరోజమ్మ మృతికి సంతాపంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి ఆర్కేరోజా ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పి, ఈ క్లిష్ట సమయంలో పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. సరోజమ్మ గారి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మృతి చెందిన సరోజమ్మ చిత్రపటానికి తమ నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ పార్టీ నాయకులు తమ సానుభూతిని తెలియజేశారు.

భూపతి అకాల మరణం టీడీపీకి తీరని లోటు

విశాలాంధ్ర-పుత్తూరు: కుప్పం నియోజకవర్గం, రామకుప్పం మండలం విర్నమల గ్రామానికి చెందిన తెదేపా యువనాయకుడు, రాష్ట్ర వన్నీకులక్షత్రీయ కార్పొ రేషన్ డైరెక్టర్ వి.భూపతి విద్యుత్ షాక్ ప్రమాదంలో మరణించడం బాధాకరమని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు, రాష్ట్ర వన్నికులక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కుడుకుప్పం షణ్ముగం రెడ్డి అన్నారు. గురువారం వారి స్వగ్రామంలో శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, కుప్పం ఇంచార్జ్ పీ.ఎస్ మునిరత్నం తో కలిసి పరమపదించిన భూపతి భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ కండువా కప్పి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని ప్రకటించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు పార్టీ అన్నివిధాలా భూపతి కుటుంబానికి అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.కె.ఏం ఉడా ఛైర్మన్ సురేష్ బాబు, రెస్కో చైర్మన్ ప్రతాప్,కుప్పం మార్కెట్ కమిటీ చైర్మన్ జి.ఏమ్ రాజు, రామకుప్పం మండల పార్టీ అధ్యక్షులు వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ జయ్ జిల్లా బీసీ కార్యదర్శి లక్ష్మీపతి, పుత్తూరు పట్టణ టి.ఎన్ ఎస్.ఎఫ్ అధ్యక్షులు అడుసుమల్లి నవీన్, కలియబాకం ఆయకట్టు చైర్మన్ రమేష్ నాయుడు, జిల్లా బీసీ సెల్ మీడియా కోఆర్డినేటర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆగమోక్తంగా గురుదక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణామూర్తికి గురువారం ఆగమోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురుదక్షిణామూర్తికి పలు రకాల అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూపతికి టిడిపి నాయకులు నివాళి

విశాలాంధ్ర-రామకుప్పం: మండల పరిధిలోని వీర్ణమల పంచాయతీకి చెందిన రాష్ట్ర వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ భూపతి విద్యుత్ షాక్ కు గురై ప్రమాదవశాత్తు మృతి చెందారు విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎంఎల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబులతో కలిసి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ తదితరులు మృత దేహానికి ఘనంగా నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు అనంతరం కుటుంబ సభ్యులకు వివరాలు అడిగి తెలుసుకుని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని దేవరాజపురం గ్రామంలో నూతన గృహప్రవేశ శుభకార్యానికి పందిర్లు వేస్తుండగా 11 కెవి విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే కుప్పకూలారని అక్కడే ఉన్న కుటుంబ సభ్యులు స్థానికులు గమనించి హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారని అయితే అప్పటికే ఆయన మృతి చెందడం జరిగిందని కుటుంబ సభ్యులు బాధాతప్త హృదయాలతో తెలపడంతో దీంతో భావోద్వేగానికి లోనయ్యారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, మాజీ సింగిల్ విండో చ్కెర్మన్ సీతాపతి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, గంట్లప్ప గౌడు, రామ్మూర్తి, సింగిల్ విండో చ్కెర్మన్ మహ్మద్ రఫీ ఆదిల్ బాషా చంద్ బాషా ఐటీడిపి మండల అధ్యక్షుడు సురేష్ మంజునాథ్ మరియు భారీగా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు

అక్రమ సస్పెన్షన్‌లను వెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర-సత్యవేడు: ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్లపై విధిస్తున్న అక్రమ సస్పెన్షన్లను వెంటనే రద్దు చేయాలని సత్యవేడు ఆర్టీసీ డిపో ఎన్ఎంయు అసోసియేషన్ డిపో సెక్రటరీ వి బాబు కోరారు.రాష్ట్ర ఎన్ఎంయు కమిటీ పిలుపు మేరకు వివిధ డిమాండ్లపై రెండు రోజులపాటు సభ్యులు ఆందోళనకు దిగారు.ఇందులో భాగంగానే చివరి రోజు గురువారం స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట ఎన్ఎంయూ అసోసియేషన్ అధ్యక్షులు పార్థసారథి ఆధ్వర్యంలో పలువురు ఎన్ఎంయు ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వి.బాబు మాట్లాడుతూ ఉద్యోగులపై పెడుతున్న అక్రమ చార్జ్ షీట్లను రద్దు చేయడంతో పాటు 1/2019 కి లోబడి నిర్ణయాలు చేయాలన్నారు.ఆర్టీసీ సంస్థలో ఏడాదికాడాది అనేకమంది ఉద్యోగులు రిటైర్మెంట్ అవుతున్న అందుకు తగ్గట్టు నియామకాలు లేవు అన్నారు. కండక్టర్లు, డ్రైవర్ల నూతన చార్టులను వెంటనే అమలు చేయాలన్నారు.అలాగే ఓడీలకు సంబంధించి సినీ యాక్టర్ ప్రకారం వేయాలన్నారు.ప్రతి ఉద్యోగికి పురుషులకు రెండు, మహిళలకు 3 రోజులు సెలవులు మంజూరు చేయాలన్నారు.తిరుపతి తిరుమల తిరుగు ఓఎంఎస్ సర్వీసులకు141 కార్డులను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించిన పక్షంలో దసలవారీగా ఆందోళనను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు స్టేట్ సెక్రటరీ చెంచులయ్య, స్థానిక డిపో చైర్మన్ సుధాకర్, అసోసియేషన్ సెక్రటరీ శేఖర్, కేయూ సుధాకర్, నరేష్,కే ఎస్ రాజు, ప్రకాష్, ఎన్ కె.నాథ్, ఉషారాణి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలలో దీక్షిత ప్రతిభ

విశాలాంధ్ర - గుడిపాల : కోనసీమలో ఈ నెల 24 నుండి 26 వరకు జరిగిన స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలలో గుడిపాల మండలానికి చెందిన 9వ తరగతి విద్యార్థిని దీక్షిత ప్రతిభ చాటింది. ఈపీ ఫెన్సింగ్ విభాగంలో ఆమె బ్రాంజ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయిలో తన సత్తాను చాటి చూపింది. ఇదే ఉత్సాహంతో డిసెంబరులో మహారాష్ట్ర రాష్ట్రంలోని సాంబాజినగర్‌లో జరగనున్న స్కూల్ గేమ్స్ నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో మన రాష్ట్రం తరపున ఆడేందుకు దీక్షిత ఎంపిక కావడం విశేషం. అంతేకాకుండా టీమ్ ఈవెంట్‌లో కూడా ఆమె బ్రాంజ్ మెడల్ సాధించింది. అదేవిధంగా టీమ్ ఈవెంట్‌లో పాల్గొన్న విద్యార్థి వినిత్ అద్భుత ప్రతిభతో గోల్డ్ మెడల్ కైవసం చేసుకుని పాఠశాల గౌరవాన్ని మరింత పెంచాడు. విద్యార్థుల విజయాల నేపథ్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. దుర్వాసులు, స్కూల్ కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, పిటీయూ సభ్యులు వీరిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులపై ఎంపీ సమీక్ష

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్‌లో రూ.50 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గురువారం పరిశీలించారు. స్టేషన్‌లో మొదటి దశలో జరుగుతున్న పనుల పురోగతిని ఆయన తనిఖీ చేశారు. పాత ఎల్‌సీ గేట్ నెం. 28 వద్ద అండర్‌పాస్ మూసివేయడంతో అక్కడ అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, వారి అభ్యర్థనను రైల్వే అధికారుల దష్టికి తీసుకెళ్లి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. స్టేషన్‌లో తాగునీటి వసతి, సైన్‌బోర్డులు, ఇతర మౌలిక వసతులపై ఎంపీ ప్రత్యేకంగా ఆరాతీశారు. తాగునీరు సక్రమంగా అందుబాటులో ఉండేలా చూడాలని, స్టేషన్‌లో సైన్‌బోర్డులు సరిగా లేవని గమనించి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముక్కంటి ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు సమాచారం అందించేందుకు రైల్వే స్టేషన్‌లోని సమాచార కేంద్రంలో సిబ్బంది 24గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈవో బాపిరెడ్డితో మాట్లాడారు. అదే విధంగా ఆలయ సేవలకు సంబంధించిన వివరాలను రైల్వేస్టేషన్ ఆవరణలలో డిజిటల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ ద్వారా గతంలో నడుస్తున్న గుంటూరు తిరుపతి ప్యాసింజర్, గూడూర తిరుపతి ప్యాసింజర్, చెన్నై - రేణిగుంట - నెల్లూరు మెమూ ప్యాసింజర్ వంటి రైళ్లు కోవిడ్ అనంతరం నిలిపివేశారని స్థానిక నాయకులు, ప్రయాణికులు ఎంపీకి విన్నవించారు. ప్రస్తుతం రేణిగుంట గూడూరు, గూడూరు - రేణిగుంట ప్యాసింజర్ రైళ్లు మాత్రమే నడుస్తున్నందున నిలిపివేసిన ప్యాసింజర్ రైళ్ల పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ మొదటి దశ అభివృద్ధి పనులు మే 26 నాటికి పూర్తికానున్నాయని స్టేషన్ మాస్టర్ ఎంపీకి తెలిపారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమని టైల్స్ ఫ్యాక్టరీలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మిక కుటుంబాలకు

50 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

- ఏఐటీయూసీ

విశాలాంధ్ర - తిరుపతి : ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల మరణించిన పోతు రాజు (28), పాండే (26) ఇద్దరి మరణం ఆ కుటుంబాలకు తీరనినష్టం జరిగిందని దీనికి పూర్తి బాధ్యత ఫ్యాక్టరీ యాజమాన్యం భరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణలు డిమాండ్ చేశారు. ఒక్కో కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి మండలం వేలంపాడులో గల సోమని టైల్స్ ఫ్యాక్టరీలో గ్యాస్ ట్యాంకర్ పేలడం వల్ల ఇద్దరు కార్మికులు చీరాలకు చెందిన పోతురాజు- ఒరిస్సాకు చెందిన పాండే ఇద్దరు కార్మికులు మరణించడం జరిగిందని మరో ముగ్గురు తీవ్ర గాయాలు పాలయ్యారని వారి కుటుంబాలకు ఫ్యాక్టరీ యాజమాన్యం పూర్తి భరోసా కల్పించాలని మెరుగైన వైద్య సేవల కోసం చెన్నై అపోలో హాస్పిటల్ కు తరలించాలని వారు డిమాండ్ చేశారు. వెంకటగిరి ప్రభుత్వ హాస్పిటల్ నందు ఉన్న కార్మిక పార్థివ దేహాలను పరిశీలించి డాక్టర్లతోనూ వారి కుటుంబ సభ్యులతోనూ మాట్లాడి పరామర్శించారు వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు .టైల్స్ ఫ్యాక్టరీ నందు కార్మికులుకు ఫ్యాక్టరీ యాజమాన్యం సేఫ్టీ పరికరాలు కార్మికులకు ఇవ్వడం లేదని ఇన్సూరెన్స్ సౌకర్యం లేదని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు కల్పించడంలో లోపం జరిగిందని 200 కోట్ల టర్నోవర్ కలిగిన ఫ్యాక్టరీలో 500 మంది కార్మికులు పనిచేస్తున్న ఫ్యాక్టరీలో కార్మిక భద్రత చర్యలు చాలా లోపబోయిష్టంగా ఉన్నాయని కార్మిక శాఖ అధికారుల పర్యవేక్షణ తగిన విధంగా లేదని అందువల్లే తలుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని. ప్రమాదాలు జరిగినప్పుడల్లా కార్మిక ప్రాణా నష్టం జరుగుతుందని కార్మికులు రోడ్ల పాలవుతున్నారని అందుకోసం తగిన చర్యలను ఫ్యాక్టరీ యాజమాన్యం చేపట్టాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఫ్యాక్టరీలో రక్షణ సౌకర్యాలు కార్మికులకు రక్షణ చర్యల లో భాగంగా బూట్లు హెల్మెట్ జాకెట్స్ సరఫరా చేయలేదని అలాగే గ్యాస్ లీకేజీ అయి బాయిలర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు రావడంతో ఇద్దరు మాత్రమే చనిపోయారని బాయిలర్ దగ్గర సూపర్వైజ్ చేయటానికి పరిశీలనకు కార్మికులు కేటాయించడం లేదని ఇది సరైన కాదని వారు అన్నారు. ఇంకా ఏ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ జిల్లా అధ్యక్షులు అండ్ చంద్రశేఖర్ రెడ్డి కాళహస్తి నియోజకవర్గం అధ్యక్షులు వైఎస్ మనీ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ వెంకటగిరి నియోజకవర్గ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి జాన్ లు ప్రతినిధి బృందంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

మాక్ అసెంబ్లీలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర - చిత్తూరు: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విజయవాడలో జరిగిన మాక్ అసెంబ్లీలో పాల్గొని మంచి ప్రతిభ చూపిన చిత్తూరు జిల్లా విద్యార్థులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ డూ డీ లు అభినందించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విజయవాడలోని శాసనసభ ఆవరణలో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ తదితరులు ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిత్తూరు జిల్లాకు చెందిన 21 విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒక్కో విద్యార్థి పాల్గొనగా, చిత్తూరు నియోజకవర్గం నుంచి కే యం హరిణి 9వ తరగతి, పుంగనూరు నియోజకవర్గం నుంచి జి పూజ, కే మేఘన పదో తరగతి, కుప్పం నియోజకవర్గంలో నుంచి జి శృతి, వి లోకేష్ పదో తరగతి, నగరి నియోజకవర్గంలో నుంచి .పరిమళ పదో తరగతి, సోఫియా తొమ్మిదో తరగతి పూతలపట్టు నియోజకవర్గంలో నుంచి ఎస్ ప్రవల్లిక తొమ్మిదోతరగతి, ధీరజ్ కుమార్ పదోతరగతి, జీడి నెల్లూరు నియోజకవర్గం నుంచి శశిర, పి గోవర్ధన్ పదో తరగతి, పలమనేరు నియోజకవర్గం నుంచి పరిణీత, జి నందిని, 9వ తరగతి విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయవాడ నుంచి వచ్చిన ఆ విద్యార్థులను కలెక్టర్ ఎస్పీలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలి

బ్యాంకర్ల కునిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-చిత్తూరు: గ్రామస్థాయిలోపొదుపుజి మహిళా సంఘాలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి డిఆర్డిఏ సిబ్బంది, బ్యాంకర్లు , సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని డి ఆర్ డి ఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ బ్యాంకుల సమన్వయంతో వివిధ ప్రభుత్వ పథకాల అమలు పై బ్యాంకుల మేనేజర్లతో, ఏపీఎంలతో ఈ ఆర్థిక సంవత్సరం బ్యాంకు లింకేజీ పై పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీదేవి లీడ్ బ్యాంక్ మేనేజర్ హరీష్ ఇండియన్ బ్యాంక్, నాబార్డ్ ప్రతినిధి ఇందిరా ,ఎస్బిఐ ఆర్ఎం పరశురామ్ , యు బి ఐ ఆర్ఎం రాకేష్ , కెనరా బ్యాంక్ ఆర్ఎం రామ్మో హన్ బ్యాంకు మేనేజర్లు డిఆర్డిఏ ఏపీఎంల తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ 2025- 26వ ఇంకా పెండింగ్ లో ఉన్న బ్యాంక్ లింకేజి , రుణాలకు సంబంధించి ప్రభు త్వము నిర్దేశించినటువంటి లక్ష్యాలను పూర్తి చేయాలని తెలిపార. గ్రామాలలోని స్వయం సహాయక సంఘాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని ఆదాయఅభివృద్ధికార్యక్రమాలకు నిర్దేశించినటువంటి ప్రణాళికను తయారుచేసి బ్యాంకు నుండి రుణాలు మంజూరు చేయించుటకు కృషి చేయాలని తెలిపారు డి.ఆర్.డి. ఎ ఏపీఎం బ్యాంక్ అధికారులు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు, గ్రామస్థాయిలో ఏపీఎంలు పొదుపు సంఘాలను బలోపితం చేయాలని ఆదేశించారు. అర్హత కలిగిన పొదుపు మహిళలకు రుణం మంజూరు చేయడంలో ప్రముఖ పాత్ర పోషించాలని ఆదేశించారు. ఏప్రిల్ మాసం నుండి నవంబర్ వరకు ఎంతమందికి రుణాలు మంజూరు చేశారు. రుణాల కొరకు వివిధ బ్యాంకుల్లో ఎన్ని అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయో అన్న దానిపై నివేదికలు అందజేయాలని ఆదేశించారు. బ్యాంకుల వద్ద ఏమైనా సమస్యలు ఉన్నాయా, అరత కలిగిన పొదుపు మహిళ ఎంపికలో ఏమన్నా సందేహాలు ఉన్నాయా అన్న విషయాల పైనివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డాక్యుమెంట్లు తయారు చేయాలి, రుణాల వరకు బ్యాంకులను సంప్రదించాలని డి ఆర్ డి ఏ సిబ్బందిని ఆదేశించారు. ఇప్పటికే వివిధ బ్యాంకులు పొదుపు మహిళలకు రుణాలు ఇవ్వడంలో చాలా వెనకబడి ఉన్నారని జనవరి లోపు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మహిళని లక్షాధికారి చేయాలని అనేక సంస్కరణలు చేపడుతున్నారని వివరించారు. జిల్లాలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో 100 గ్రూపులకు రుణాలు ఇవ్వడానికి బ్యాంక్ మేనేజర్ ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కి వివరించడం జరిగింది. అందుకు అవసరమైన సహాయ సహకా రాలు లబ్ధిదారులు ఎంపిక డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో కార్యక్రమాల్లో చేపట్టాలని పిడి ఆదేశించారు. పెద్దపంజాణి, తవణంపల్లి, గుడిపాల, వి కోట. శాంతిపురం, కార్వేటినగరం, చిత్తూరు, నగరి, రొంపిచర్ల మండలాలకు సంబంధించిన, ఏపీఎంలతో బ్యాంకు లింకేజీ పై ఆరా తీశారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.